




క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు :డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో 47వ డివిజన్ పరిధిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, ఉచితంగా క్రీడా కిట్లు ఇవ్వాలని, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని 47వ డివిజన్ సచివాలయం అడ్మిన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లకు క్రీడా కిట్లు అందజేయ కపోవడం దారుణమన్నారు. ప్రతి డివి జన్ పరిధిలో క్రీడాకారులు ఆటలు ఆడేందుకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. నగర నియోజకవర్గ పరిధిలో మినీ , ఇండోర్ స్టేడియాలు ఏర్పాటు చేయాలని కోరారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. కుళాయిల ద్వారా సురక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు, బాలు, రాజా తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'మిచాంగ్' రైతన్నలను ముంచేసింది..!

- ◆70 వేల ఎకరాల్లో వరి, నారుమళ్లు ధ్వంసం
- ◆విత్తనాలతో సరిచేస్తున్న ప్రభుత్వం
- ◆నేడు కేంద్ర బృందం రాక

మిచాంగ్ తుపాన్ బీభత్సం సృష్టించింది. అంచనాలకు అందని అపార నష్టాన్ని మిగిల్చింది. రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఈనెల 5న కాళరాత్రిగా మారింది. వివిధ శాఖలకు భారీగా నష్టం జరిగినా రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. జిల్లా వ్యాపితంగా నారు, నారుమళ్లు 70 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. మరో వైపు గ్రామీణ స్థాయిలో నష్టం అంచనా వేస్తున్నారు. 18వ తేదీ నాటికి పూర్తి వివరాలు అందిస్తామని వ్యవసాయశాఖ జెడి తెలిపారు. నేడు తుపాన్ వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించనుంది. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నారమళ్లు, నారు దెబ్బతిన్న రైతులకు ఇప్పటి వరకు 4,500 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. ఇవి కాకుండా నగదు రూపంలో ప్రభుత్వ సాయం అందడం లేదు. విద్యుత్ రంగానికి తీవ్రంగా నష్టం జరిగింది. సుమారు రూ.411 కోట్ల నష్టపోయారు. కేంద్ర సాయం కోసం రాష్ట్రం, రాష్ట్ర ప్రభుత్వం కోసం ప్రజలు



కావలి వద్ద దెబ్బతిన్న రోడ్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ మిగిల్చిన నష్టం అంచనాలకు అందడం లేదు. అధికారులు ప్రాథమిక అంచనాలు తయారుచేసింది.జిల్లాలోని 38 మండలాల్లో 19 మండలాల్లో తుపాన్ ప్రభావం కనిపించింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది నష్టం అంచనా వేసే పనిలో ఉన్నారు. 18వ తేదీ నాటిని వ్యవసాయశాఖ పూర్తి నివేదికను అందివ్వనుంది. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం సుమారు 70 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 1200 హెక్టారుల్లో నారుమళ్ల దెబ్బతిన్నాయి. ఎకరా నారు సుమారు 50 ఎకరాల చొప్పున సుమారు 60 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు అంచనా వేశారు.3500 హెక్టార్లు సుమారు 10 వేల ఎకరాల్లో వరి నీట మునిగింది. నీరు వెళ్లిపోయినా నారు, నారుమళ కుళ్లిపోయాయి. రైతులు అప్పులు చేసి ఇప్పటి వరకు విత్తనాలు, దుక్కి దున్నడం, నారేతలతో భారీగా ఖర్చు చేస్తున్నారు. నారుమళ్లకు నీరు అందుతుందా లేదా అనే ఆందోళనతో ఉన్న రైతులను ఒక్క సారిగా మిచాంగ్ తుడిచిపెట్టేసింది. భారీ నష్టాన్ని మిగిల్చింది. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామని ప్రకటించింది. ఇప్పటి వరకు కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు అందించినట్లు సమాచారం. కొందరు ప్రయివేటు ఏజెన్సీల వద్ద కొనుగోలు చేస్తున్నారు. 505 కిలో మీటర్ల ఆర్అండ్‌బి రోడ్లు, దెబ్బతిన్నాయి. రోడ్లకు గండ్లు పడడంతో సుమారు రూ.374 కోట్లు నష్టం జరిగిందని అంచనా వేశారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ, స్కూల్స్, రూ. 2.84 కోట్లు నష్టం జరిగింది. మైనర్ ఇరిగేషన్ శాఖలో 85 చెరువులు దెబ్బతిన్నాయి. సుమారు రూ.18.50 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. మత్స్యశాఖకు భారీ నష్టం జరిగింది. రొయ్యలు, చేపల చెరువులు, బోట్లు, వలలు, దెబ్బతిన్నాయి. సుమారు రూ.10.98 కోట్లు అంచనా తయారు చేశారు. విద్యుత్ శాఖకు అపార నష్టం జరిగింది. సుమారు రూ. 411 కోట్లు అంచనా వేశారు. 33 కెవి 142, 11 కెవి ఫీడర్స్ 1040, 33-11 కెవి పోల్స్ 273, 11 కెవి పోల్స్ 1021, ఎల్‌టి పోల్స్ 1635, దెబ్బతిన్నాయి.



టిపి గూడూరు నరుకూరులో నీట మునిగిన నారుమళ్లు

రైతులకు విత్తనాలు ఇస్తున్నాం- జెడి

మిచాంగ్ తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన జిల్లా రైతులను ప్రభుత్వం ఆదు కుంటుందని, 80 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇస్తున్నామని వ్యవసాయశాఖ జెడి తెలిపారు. జిల్లా వ్యాపితంగా 7వేల క్వింటాళ్లు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4,500 క్వింటాళ్లు వరకు రైతులకు అందించామని చెప్పారు. వరి ప్రాథమిక దశలో ఉండడంతో కేవలం విత్తనాలు మాత్రమే సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

నేడు కేంద్ర బృందం రాక..!

మిచాంగ్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న జిల్లాను పరిశీలించడంతోపాటు, నష్టాన్ని అంచనా వేయడానికి నేడు ఉమ్మడి జిల్లాకు రెండు కేంద్ర బృందాలు రానున్నాయి.ఇందుకు సంబంధించి అధి కారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 13న విజయవాడకు చేరుకునే బృందం, నేడు జిల్లాకు రానుంది. ఉదయం 8 గంటలకు విజయవాడలో బయల్దేరి మధ్యాహ్నం 12 గంటలకు వేగూరు చేరుకుంటుంది. 12 నుంచి 1.30 వరకు తుపాన్ నష్టాన్ని పరిశీలిస్తారు. పల్లిపాడు, జగదేవిపేట, కొత్తూరు, ములుమూడి, తాటిపర్తి రోడ్లు, సౌత్ మోపూరులో పర్యటిస్తారు. రాత్రికి విజయవాడ చేరుకుంటారు. మరో బృందం విజయవాడలో బయల్దేరి ఉదయం 11 గంటలకు కోట మండలం, ఊనుగుంటపాళెం, విద్యానగర్, బాలిరెడ్డిపాళెం, స్వర్ణముఖి నది, తోపాటు రోడ్లు, వ్యవసాయ పొలాలు పరిశీలిస్తారు. 3 గంటలకు సూళ్లూరుపేట, మీ దుగా కడలూరు వరకు వెళతారు. రాత్రికి విజయవాడ వచ్చిన ముఖ్య మంత్రితో సమావేశమవుతారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



నెల్లూరులో మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు షాహినాబేగం

ప్రజాశక్తి -నెల్లూరు :అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నా రెండో రోజూ కొనసాగింది. బుధవారం అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు, రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్ ఏ ఎఫ్ టు యు జిల్లా నాయకులు యానాదయ్య తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం కన్నా కనీసం వెయ్యి రూపాయలు అదనంగా పెంచుతానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయినా ఆహామీని అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, శ్రామిక మహిళ రూరల్ కార్యదర్శి షేక్ షాహినా బేగం, ఏపీ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నెల్లూరు అర్బన్ ప్రాజెక్ట్ నాయకులు బి .రజిని, ఏ. కామాక్షి, మల్లెమ్మ సంపూర్ణమ్మ,రమాదేవి,కుమారి, నాగ భూషణమ్మ, ఉష, కల్పన హేమ ఉన్నారు.

అంగన్‌వాడీలపై బెదిరింపులు సరికాదు



కందుకూరులో..

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా వారిని బెదిరిస్తూ ప్రకటన ఇవ్వటాన్ని ఖండిస్తున్నామని ఎఐఎఫ్టీయు (న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్ బాబు పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఏఐఎఫ్టీయు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు సి. పెద్దన్న ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు బుధవారం పలువురు మద్దతు తెలిపారు. టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజేత రెడ్డి, టిడిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు భూలక్ష్మి, నగర అధ్యక్షురాలు రేవతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ తదితరులున్నారు. వెంకటాచలంలో జరిగిన అంగన్‌వాడీల సమ్మెలో టిడిపి నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.



వెంకటాచలంలో సంఘీభావం తెలుపుతున్న 'సోమిరెడ్డి'

సోమిరెడ్డి సంఘీభావం

వెంకటాచలం మండలంలో అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు జనసేన, టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, జనసేన నియో జకవర్గ ఇంచార్జి బొబ్బేపల్లి సురేశ్ నాయుడు ఉన్నారు.

కందుకూరు : ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద బుధవారం అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకులు ఆర్ సరస్వతి, ప్రభావతి అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి అధ్యక్ష వహించిన ఆర్ సరస్వతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పై పని భారం పెంచిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీకి పాల్పడుతు న్నారన్నారు. అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు ఏ అనురాధ, సిఐటియు కందుకూరు ప్రాజెక్టు గౌర వాధ్యక్షులు ఎస్ఎ గౌస్ సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి, కందుకూరు పట్టణ అంగన్వాడీలు అనూష, దివ్యశ్రీ, ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.కె రహమతున్నిసా, వివి పాలెం మండల నాయకులు ఎం జయలక్ష్మి, ఏ అరుణ ,పి భారతి, ఎస్ సంపూర్ణ ,జ్యోతి ,అనురాధ, రాధ, మల్లిక, చెంచులక్ష్మి, హెల్పర్లు దివ్యభారతి, సుభాషిణి, మస్తానమ్మ ,శశి కేశవ కుమారి ఉన్నారు.

ఉలవపాడు :ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద అంగన్‌వాడీల ఆందోళన కొనసాగింది. ఈ ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా లక్ష మంది అంగన్‌వాడీలు నెలరోజుల ముందు నుండి తమ సమస్యలు పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి నోటీసు ఇస్తేపరిష్కారం చెయ్యకుండా మీరు సెంటర్లు తెరవకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరించడం సరికాదని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియూ) ఉలవ పాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్ ఇంది రావతి ,ఉలవపాడు మండల సీఐటీయూ అధ్యక్షులు వాకాలతారెడ్డి, గుడ్లూరు మండల అధ్యక్షులు ఎస్.కే పద్మజ, లింగసముద్రము నేత కె.సుగుణ, అంగన్‌వాడీ నాయకులు కత్తి బుజ్జమ్మ, కష్ణ కుమారి, గీత, పద్మజ, అమిరున్నీసా, పద్మ, కామాక్షి ఉన్నారు.

కలువాయి : అంగన్‌వాడీలు, హెల్పర్లు బుధవారం సమ్మె చేశారు. కలువాయి బస్టాండ్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ స్వర్ణకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు



ఉలవపాడులో..

ప్రజలకు అండగా ఉంటాం : ఇంటూరి


కందుకూరు :పట్టణంలోని 6వ వార్డు కోటకట్ట మసీదు ప్రాంతంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం నిర్వహించారు. ముందుగా ఆ ప్రాంతంలోని ముస్లింలంతా, పెద్దఎత్తున తరలివచ్చి నాగేశ్వరరావుకి ఘనస్వాగతం పలికారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ మున్నా, షేక్ మియాజాన్, షేక్ దావూద్ బాషా, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ అహ్మద్, షేక్ రియాజ్, షేక్ సలీం, షేక్ అబ్దుల్లా, షేక్ సంధాని, షేక్ జిలాని, షేక్ సుభాని ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి - కందుకూరు :కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో రెండు 100 కె.వి. నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కొత్త లైన్ వేస్తున్నారు. దీంతో గురువారం 10 గంటల నుంచి సా యంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదలకు చేయనున్నట్లు కందుకూరు టౌన్ ఎఇ టివి నరసిహం కోరారు. సాయి నగర్, బలరామయ్య తోట, ఐ ఎస్ రావు నగర్, గాజులు కాలువల రోడ్డు ప్రజలు గమనించాలని కోరారు.

పాఠశాలలో ఎంఎల్ఎ పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనం అవసరాలు, ఇతర అవసరాల కోసం షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరడంతో దాతలు సహకారంతో నిర్మించేలా చర్యలు తీసుకున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి బుధవారం పాఠశాలను పరిశీలించారు. ఆయన ఆయన షెడ్‌ను నిర్మించే ప్రదేశాన్ని చూసి వివారాలు తెలుసుకున్నారు. ఆటస్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు కోరారు. త్వరలోనే ఏఈ అంచనాలను తయారు చేయించి పనులు ప్రారంభిస్తారని ఎంఎల్ఎ తెలిపారు. అక్కడ రెండు కొబ్బరి మొక్కలను నాటారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య,తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ శేషుబాబు,ఎస్ఐ బాజీబాబు, వైసిపి కన్వీనర్ తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,స్కూల్ కమిటి చైర్మన్ మాచేపల్లి మాల్యాద్రి,ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు ,క్రిష్ణకుమార్, కొండయ్య ఉన్నారు.



రైతులకు అవగాహన

కందుకూరు :కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త , హెడ్ డా.జి.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో రైతులకు, మహిళలకు 3 రోజులపాటు భారత వ్యవసాయ పరిశోధనా మండలి – కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ, రాజమండ్రికి విజ్ఞానయాత్ర కోసం బుధవారం తీసుకెళ్లారు. పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. సి.టి.ఆర్.ఐ. కందుకూరు అధిపతి డా.అనురాధ, శాస్త్రవేత్త డా.గంగాధర్ కెవికె సిబ్బంది అశ్విని, జ్యోతి, విశాల్, సుధాకర్ ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు

తోటపల్లిగూడూరు : దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఇఒ పిఆర్‌డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తోటపల్లిగూడూరు మండలం ఈదూరు హరిజనవాడలో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మిచౌంగ్ నేపథ్యంలో దోమలు విస్తరించే అవకాశ ముందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన తెలిపారు.

కాటేపల్లిలో చిరుత కలకలం..!

తోటపల్లిగూడూరు :జనవాసాల మధ్య పట్టపగలు చిరుత సంచరించడం ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. ఆలయానికి పూజల కోసం వచ్చిన మహిళలను భయభ్రాంతులకు గురిచేసిందంటున్నారు. మండపం పంచాయతీ కాటేపల్లి సముద్ర తీరంలో మంగళవారం చిరుత పులి కనిపించిందని కాటేపల్లి శివాలయంలో పూజల కోసం వచ్చిన కొందరు మహిళలు తె లిపారు. చిరుత కనిపించడం తో మహిళలు భయంతో పరు గులు దీసినట్లు తెలిసింది.

తుపాన్ బాధితులకు నష్టపరిహారం అందజేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు :నగర నియోజకవర్గ పరిధిలో తుపాన్ బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బాధితులు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజక వర్గంలో తుపాన్ కారణంగా అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయన్నారు. ఇళ్లలోకి నీరు చేరి వస్తువులు, దుస్తులు, సరుకులు తడిసిపోయాయన్నారు. నిరాశ్రయులుగా మిగిలారన్నారు. ఒకరోజు భోజనాలు ఏర్పాటు చేసి అధికారుల చేతులు దులిపేసుకున్నారన్నారు. నేటికీ బాధితులకు సాయం అందలేదన్నారు.కొంతమందికి కేవలం 2500 ఇచ్చి అదే సాయంగా చెబుతున్నారన్నారు. బాధితులందరికీ 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన ఇళ్లకు 5 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు 10వేలు, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 25 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలో అన్ని రోడ్లు ధ్వంసం అయ్యాయని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా రెవిన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, నగర నాయకులు మూలం ప్రసాద్, అల్లంపాటి శ్రీనివాస రెడ్డి,అత్తిమూరి శ్రీనివాసులు,ఆర్ నగేష్,శివకుమారి, సంపూర్ణమ్మ, నారాయణ, ఫయాజ్,రఫీ, ఏమేలు ఉన్నారు.



నిరసన ప్రదర్శన చేపట్టిన సిపిఎం నాయకులు

'ఉపాధి'లో మహిళల భాగస్వామ్యంపై ఎంపి 'వేమిరెడ్డి' ప్రశ్న

నెల్లూరు :రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం రాజ్యసభలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. గత ఐదేళ్లలో ఎపిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నైపుణ్యం లేని కార్మికులకు సంవత్సరాల వారీగా ఎన్ని రోజులు పని కల్పించారు.?, గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకం కింద మహిళల భాగస్వా మ్యం వివరాలు తెలియ జేయాలని ఆయన కోరారు. కేంద్ర గ్రామీణా భివద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి లిఖిత పూర్తకంగా సమాధానమిచ్చారు.

తుపాన్ బాధితులకు సాయం

తోటపల్లిగూడూరు : ఆపద వస్తే ఆలస్యం చేయకుండా స్పందించే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచా యతీ మత్స్యకార గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ బాధితులకు మంత్రి గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, పిఎసిఎస్ ఛైర్పర్సన్ కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి, వైసిపి నేతలు కావల్ రెడ్డి రంగారెడ్డి, రవీంద్రారెడ్డి ఉన్నారు.



'స్పందన' ఫిర్యాదులకు పరిష్కారం

నెల్లూరు సిటీ : నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నిర్వహించే స్పందన వేదికలో అందుకున్న కొన్ని ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు అధికారులతో కలిసి కమిషనర్ వికాస్ మర్మత్ బుధవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముత్తుకూరు రోడ్డు కూడలిలోని రామలింగాపురం పరిసర ప్రాంతాల్లోని రోడ్డు ఆక్రమణలను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

పొదలకూరు :సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోనే ప్రగతి సాధ్యమని విరువూరు మాజీ సర్పంచ్ బచ్చల సురేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలం లోని విరువూరు గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి విజయం తథ్యం : నారాయణ

నెల్లూరు సిటీ :వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయమే నినాదంగా... ప్రతి అడుగు ప్రజల వైపు పయనించాలని మాజీమంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజి క్యాంపు కార్యాలయంలో బుధవారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఆయన నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల వైస్ ప్రసిడెంట్లతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులను ఆదుకోవాలి : టిడిపి

పొదలకూరు :మిచాంగ్ తుపాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి మల్లిఖార్జున నాయుడు, రైతు సంఘం నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలోని తహసీల్దారు కు తుఫాను బాధితులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, పల్లారపు కష్ణ యాదవ్,వెంకట రమణయ్య, తల్లిక ప్రసాద్,నారయ్య నాయుడు, బ్రహ్మయ్య, మోహన్ రావు, పెంచలయ్య ఉన్నారు.

వికలాంగురాలిపై అత్యాచారయత్నం

పొదలకూరు : పొదలకూరు పట్టణంలో ఓ దివ్యాంగురాలి ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి ప్రయత్నించిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితురాలు ఆత్మ హత్యాయత్నానికి యత్నించింది. వివరాల మేరకు పట్టణంలోని కాకాణి రమణారెడ్డి కాలనీకి చెందిన 22 ఏళ్ల దివ్యాంగురాలిపై పొదలకూరు పట్టణంలో ఓ పిండి మిల్లు నిర్వహిస్తున్న పేరిచర్ల పవన్ (26) మంగళ వారం పిండి మిల్లులోనే అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆ యువతి కేకలు వేస్తూ తప్పించుకొని ఇంటికి వెళ్లింది. అయితే విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడానికి భయపడింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆ యువతి గోళ్ళ కు వేసుకొనే గోళ్ల రంగు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు గమనించి యువతిని పొదలకూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తనపై జరిగిన అఘాయిత్యాన్ని ఆ యువతి తల్లి దండ్రులకు వివరించింది. తల్లిదండ్రులు పొదలకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది. బాధితురాలికి మెరుగైన వైద్య చికిత్స కోసం నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పలుచోట్ల వైసిపి జెండా ఆవిష్కరణ

కందుకూరు : మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘతన వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. స్థానిక ఐ యస్ రావు నగర్ సచివాల యం వద్ద ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం చేపట్టారు. సభకు మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇంకా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడారు. జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వైసిపి రాష్ట్ర నేతలు గణేషం గంగిరెడ్డి, పాశం కొండయ్య ,జాజుల లావణ్య ,షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్, హమీద్ ఉన్నారు.

నెల్లూరు అర్బన్: 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీని ప్రారంభించారు. ఎపికి జగన్ మళ్లీ ఎందుకు కావాలో వివరించారు. అనంతరం డివిజన్లోనే 3వ సచివాలయం పరిధిలో పార్టీ జెండాను డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆవిష్క రించారచు.



తోటపల్లి గూడూరులో..

తోటపల్లిగూడూరు : సంక్షేమమే అభివద్ధి అని నిరూపించిన సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తోటపల్లిగూడూరు మండలం పొట్లపూడిలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకరయ్య గౌడ్, సచివాలయాల ఇన్‌ఛార్జి సురేంద్ర బాబు, సర్పంచ్ ప్రసూన, తహశీల్దార్ లావణ్య, ఎంపిడిఒ ప్రత్యూష రెడ్డి, ఈఓపిఆర్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. సుధీర్ రెడ్డి మాట్లాడారు. వైసిపి జెండా ఆవి ష్కరించారు. గహ సారథులు ,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాలు పంపిణీ

లింగసముద్రం : అసైన్‌మెంట్ పట్టాలు పొంది 20 ఏళ్ల పూర్త యిన వారికి శాశ్విత ప్రయోజనాలు కలిగేలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వారికి సంపూర్ణమైన హక్కులు కలిగించేలా నిర్ణయం తీసుకున్నారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం లింగసముద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అసైన్ మెంట్ భూముల యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాల పంపిణీ తహశీల్దార్ టి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పది గ్రామాలకు సంబంధిచి వెయ్యి ఎకరాలను 839 మందికి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మరో మూడు వారాల తర్వాత మరికొంత మందికి అందజేస్తామన్నారు. తొలుత వైసిపి కార్యలయంలో కన్వీనర్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన మాజీ ఎమ్మెల్యే మానుగుంట ఆదినారాయణరెడ్డి వర్ధతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, తహశీల్ధార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ శేషుబాబు,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,ఎంపి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,సర్పంచ్‌లు దామా సీతారామయ్య, వంటేల శ్రీనివాసులు,డబ్బుగొట్టు మల్లిఖార్జున, వైసిపి నాయకులు ఉన్నారు.



భూ హక్కు పత్రాన్ని అందజేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఆదినారాయణరెడ్డి వర్ధంతి

భారీగా తరలివచిన 'మానుగుంట' అభిమానులు


ప్రజాశక్తి-కందుకూరు :మాజీ ఎంఎల్ఎ దివంగత మానుగుంట ఆదినారాయణ రెడ్డి వర్ధంతి కార్యక్రమం బుధవారం ఆయన స్వగ్రామం మాచవరంలో జరిగింది. ఆయన తనయుడు, ప్రస్తుత ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ,మానుగుంట ప్రభాకర రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆదినారాయణ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఆదినారాయణ రెడ్డి, ప్రజా బంధుగా, నిగరివిగా కందుకూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు కొనియాడారు మానుగుంట అభిమానులు స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు గంగవరపు వెంకటరావు, ఆవుల మాధవరావు,కోడాలి కోటేశ్వరరావు, సూరం వేణుగోపాల రెడ్డి,తోకల కోండయ్య,చీమల వెంకట రాజ,ఇంటూరి మాధవరావు,తోట్టెంపూడి శ్రీనివాసులు ఉన్నారు.



ఆదినారాయణరెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఆదరాభిమానాలకు ధన్యవాదాలు : ఎంఎల్ఎ

మానుగుంట కుటుంబంపై నియోజకవర్గ ప్రజలు విశేషమైన ఆదరా భిమానాలను చూపుతున్నందుకు తమ కుటుంబ సభ్యులందరం ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. వేలాది మంది అభిమానులు తమ స్వగ్రామానికి వచ్చి తన తండ్రి విగ్రహానికి నివాళి అర్పించడం ఆయనపట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ఉద్యోగుల వివరాలు బహిర్గతం చేయాలి

నెల్లూరు సిటీ : నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పొరుగు సేవల ఉద్యోగాల వివరాలు బహిర్గతం చేయకుండా రహస్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సిపిఐ జిల్లా సమితి సభ్యులు వాటం భేటీ నాగేంద్రబాబు డిమాండ్ చేవారు. సంతపేటలోని సి.పి.ఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సి.పి.ఐ నగర నాయకులు షేక్ .ముక్తియార్ , కైలాస్ సతీష్ , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఐ బాధ్యతలు స్వీకరణ

పొదలకూరు :పొదలకూరు నూతన సిఐగా ఆర్.రాంబాబు బుధవారం నియ మితులయ్యారు. ఆయన ప్రకాశం జిల్లా నుంచి బదిలీ పై పొదలకూరు వచ్చారు. జర్నలిస్టు సోదరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నిరవధిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి : దేశవ్యాప్త నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల జిడిఎస్ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వారు మాట్లాడుతూ దేశవ్యాప్త జి.డి.ఎస్. ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఆలిండియా సంఘం పోస్టల్ డిపార్ట్మెంట్‌కు నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. బిజలను 8 పని గంటలుగా చేసి డిపార్ట్మెంట్‌లో కలపాలని, జిడిఎస్‌లను రెగ్యులర్ ఉద్యోగులతో పాటు జీతాలు, బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. జిడిఎస్ ఉద్యోగులు కొత్త వారైన, రిటైర్ అయ్యేవారు ఈనిరవధిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఎపిఒకు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి



ప్రజాశక్తి-ఉదయగిరి : డిసెంబర్ 18 జనవరి 5న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నెల్లూరు కలెక్టరేట్ ముట్టడి చలో విజయవాడ వెళుతున్న సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎపిఒ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. బుధవారం స్థానిక ఎపి కార్యాలయం ఆయనకు ఫీల్డ్ అసిస్టెంట్ డిస్ట్రిక్ యూనియన్ సెక్రటరీ యు.గురవయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర సిఐటియు యూనియన్ పిలుపు మేరకు డిసెంబర్ 18 కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా 2024 జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఐ.ప్రతాప్, కార్యదర్శి షేక్ ముక్తియార్, ఉపాధ్యక్షులు ఎస్ ప్రవీణ్, ఉపకార్యదర్శి బి.సిద్దయ్య, తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జాతీయ సమ్మేళనం జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-దగదర్తి : జైభీమ్ 2వ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయాలంటూ జై భారత్ జాతీయ కార్యదర్శి ఖదీజా లోకేష్ పిలుపునిచ్చారు. బుధవారం దగదర్తిలోని కార్యక్రమం చేపట్టారు. అనంతరం కరపత్రాలను పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జై భారత్ జాతీయ కార్యదర్శి ఖదీజా కార్తికేయ పోలవరపు, జైభారత్ ఎస్‌సి పోరాట వేదిక ఎపి రాష్ట్ర కార్యదర్శి ఖదీజా శ్యామ్ సుందర్ కోవూరు, జె.ఎస్.పి.వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు ఖదీజా విజయ కుమార్ ఇందుకూరి, జిల్లా దళిత నాయకులు దార చంద్రశేఖర్, జూపూడి ఆద్దయ్య, స్థానిక గ్రామస్తులు జల్లిగుంట లక్ష్మణరావు, ములతాటి పవన్ కుమార్, కొప్పోలు అభిషేక్, వారాది తరుణ్, మద్దూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

7న కవితల పోటీలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రముఖ రచయిత పొట్లూరు సుబ్రమణ్యం రచించిన "సముద్ర తీర కథలు" అనే పుస్తకం జనవరి 7న విడుదల సందర్భంగా "సముద్ర నేపథ్యం"గా కవితల పోటీ నిర్వహిస్తున్నట్లు మైపాడు గ్రామంలో కవి, రచయిత డాక్టర్ పేరిశెట్టి శివకుమార్ ప్రకటనలో తెలిపారు. బుధవారం మైపాడులోని ఆయన నివాసం వద్ద రచయితలు విలేకరుల సమావేశం నిర్వహించారు. రచయితలు పొట్లూరి సుబ్రహ్మణ్యం, వినుకొండ వెంకటేశ్వర్లు, పేరిశెట్టి శివకుమార్ పాల్గొన్నారు.

విఎస్‌యు పీడీల సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ అనుబంధ కళాశాల పరిధిలోని వ్యాయామ అధ్యాపక సంఘం ఏర్పడింది. కావలిలో వి.ఎస్.యు. అంతర్ కళాశాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (మెన్ అండ్ విమెన్) క్రీడాపోటీల సందర్భంగా జె.బి. డిగ్రీ కళాశాల ఆవరణంలో జరిగిన వ్యాయామ అధ్యాపకుల సమావేశంలో సంఘం అధ్యక్షులుగా సిరిమాన్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కె.పి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సి.విజయకర్, జాయింట్ సెక్రటరీగా కె.తిరుమల, కోశాధికారిగా రామిరెడ్డి కృష్ణమూర్తిలతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీనియర్ పి.డి.లు ఆర్.మాల్యాద్రి, పి.ప్రసాద్ రెడ్డి, పి.నారాయణ రాజు, ప్రవీణ్ కుమార్, సిహెచ్.మణికంఠ, శ్రీనివాసులు, కె.బాబు, శివ, రమేష్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అవినీతికి అంతులేదు..

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతికి అంతు లేదని ఇరిగేషన్‌లో రూ.9కోట్లు దోపిడీ చేశారని వాటి ఆధారాలతో సహా త్వరలో బయటపెడతానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆయన పట్టణంలోని వైట్‌హౌస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం బిజెపి నాయకులతో కలిసి రానున్న ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి పార్టీ కోసం కృషి చేయాలని నాయకులతో కలిసి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, మాకాని శ్రీనివాసులు, కన్నబూరు శ్రీనివాసులు, మామిడాల వెంకటేశ్వర్లు, ప్రసాద్, మంద కిరణ్ పాల్గొన్నారు.

మేకపాటికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉత్తమ ప్రశంసాపత్రం అందచేసిన సహకారం అందించిన సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డికి జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాధ్ల యస్దాని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ హర్ దిల్ మే వైయస్సార్ హం సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం అన్ని మసీదుల ఆధునీకరణ చేపట్టనున్నారు. ఈ మసీదుల ఆధునీకరణ కోసం కృషికి ఉప సర్పంచ్ ముర్తిగా హుస్సేన్ ఎంపిటిసి పెద్ద మస్తాని యస్దాని సయ్యద్ అంజాద్ హుస్సేన్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస అవార్డు అందుకోవడం సంతోషదాయకమన్నారు. మౌలిక వసతులు సమకూర్చి ఆధునీకరణకు కృషి చేసి మసీదులకు నూతన వైభవం తెచ్చామన్నారు.

గ్రంథాలయ బకాయిలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలో గ్రంథాలయ సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.69.69 కోట్లు సెస్ బకాయిలు రావాల్సి ఉందని గ్రంథాలయ చైర్మన్ ఉ.శారద అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయ నూతన నిర్మాణ భవనాన్ని బుధవారం ఆమె గ్రంథాలయ జిల్లా కార్యదర్శి కుమార్‌రాజుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్ : గ్రామ, వార్డు సచివాలయంలోని ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలను గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.వి మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చినప్పుడు 19శాఖల ఉద్యోగులను నియమించి సేవలందిస్తున్నారన్నారు. దార్ల చలమయ్య, ఎస్‌కె నాయబ్ రసూల్, పెంచలకృష్ణ, రమేష్, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, చంద్ర, రామలింగయ్య, తేజ, తదితరులున్నారు.

నిధులు దారిమళ్లింపు దారుణం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం సోమశిల జలాశయం కోసం మరమ్మతుల నిమిత్తం విడుదల చేసిన ఎఐబిపి (ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం) కింద విడుదల చేసిన రూ.30 కోట్లను కూడా మరమ్మతులకు వినియోగించకుండా దారి మళ్లించడం ఎంతో దారుణమైన చర్యగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ అన్నారు. బుధవారం చెరువుకు వెళ్లి కెనాల్ సిస్టమ్ పడుకు చేరుకొని ఆయన పరిశీలించారు.

'ఆడుదాం ఆంధ్ర'కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలో 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సంబంధించిన బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీహరి మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు, పిఇటిలతో ప్రత్యేకంగా టెలి కాన్ఫరెన్స్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. ఎంఇఒలు రమేష్, వై.చెంచులక్ష్మయ్య, పోటూరు ఫిజికల్ డైరెక్టర్ బి.వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రజా ఆరోగ్యమే మహాభాగ్యం అని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారి విజయ కుమార్ అధికారులతో స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ గదిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

గ్రూప్-2 పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆత్మకూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు గుంటూరులోని టార్గెట్ ఐఎఎస్ అకాడమీ వారి సహకారంతో లైవ్ ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. ఉచిత శిక్షణకు అర్హత ఉన్నవారు ఎంఎల్ఎ కార్యాలయంలో తమ విద్యార్హత వివరాలతో డిసెంబర్ 27 వరకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 8331817569, 6281505768 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : కడప - విజయవాడ 567జాతీయ రహదారిపై ఏపినీగలవ సమీపంలో ఆటోబోల్తా పడిన ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బద్వేల్ నుండి పామూరుకు టమోటా లోడ్‌తో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె



సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం కోరారు. బుధవారం సిడిపిఒ కార్యాలయం ఎదుట రెండవరోజు సమ్మెలో ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి 20రోజులు గడుస్తున్న నేటికీ ఫలితం లేదని అందుకే అంగన్‌వాడీలు రోడ్డెక్కి సిడిపిఒ కార్యాలయం ఎదుట సమ్మె చేపడుతున్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని మినీ వర్కర్లను మెయిన్‌గా చేసి రూ.26వేల వేతనం అందజేస్తూ సుప్రీంకోర్టు జిఒలు ప్రకారం గ్రాడ్యుయేట్‌ను అందజేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఇబ్బందికరంగా ఉన్న ఎఫ్ఆర్‌సి యాప్‌ను రద్దు చేయాలన్నారు. ఇప్పటికే రెండుసార్లు తమతో చర్చలు జరిపారు. తప్ప ఫలితం లేదని జరిగిన చర్చలు విఫలమయ్యాయన్నారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆర్‌డిఒ తదితర అధికారులను అంగన్‌వాడీ వర్కర్లపై ఒత్తిడి తెస్తున్నారని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అధికారుల పరిష్కరిస్తే సమ్మెను సంపూర్ణంగా విరమించుకుంటామని బలవంతపు సమ్మె విరమణ చేయొద్దని ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం అంగన్‌వాడీ సెంటర్లకు వచ్చే వస్తువులను సిడిపిఒ కార్యాలయంలోని ఉంచాలని సమ్మె అనంతరం వచ్చిన నిత్యావసర వస్తువులను అన్ని అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కొంతవరకు కేంద్రంలో నిలువ ఉంచాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలే ప్రభుత్వం చేపట్టి నాలుగు సంవత్సరాల గడుస్తున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణలో కెసిఆర్‌కు ఏం జరిగిందో అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లతో పెట్టుకోవద్దని హెచ్చరిం చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు రజియా, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు రమాదేవి, సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్రప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రెండో రోజు బుధవారం సమ్మె నిర్వహించారు. అంగన్‌వాడీల సమ్మెకు జిల్లా రైతు సంఘం మద్దతు తెలిపింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నామే తప్ప.. ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, సిఐటియు మర్రిపాడు మండల కార్యదర్శి బత్తల రత్తయ్య, ఆవాజ్ మర్రిపాడు నాయకులు మహమ్మద్ గౌస్, రహంతుల్లా, మహిళా సంఘం నాయకురాలు శ్యామలమ్మ, జాన్సన్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, లక్ష్మి, వసుంధర, సునీత, నూర్జహాన్, భాగ్యమ్మ, మర్రిపాడు, అనంతసాగరం అంగన్‌వాడీలు, హెల్పర్లున్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారం కోరుతూ మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద రెండవ రోజు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఆశావర్కర్స్ యూనియన్ ట్రెజరర్ మధుసూదనమ్మ, విజయమ్మ, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి అంగన్‌వాడీలకు సంఘీభావం తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో సంఘం నాయకులు మారుబోయిన రాజా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మునుపు అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా రూ.1000 అదనంగా పెంచుతామనీ హామీనిచ్చినట్లు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగున్నర సంవత్సరం గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వర రావు, ఆటో యూనియన్ నాయకులు ఎస్.కె.చాన్ బాషా, లీగల్ అడ్వైజర్ శ్యామ్ రెడ్డి, వెన్ను వేణు తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంగన్‌వాడీలకు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెండవ రోజు కూడా సమ్మె బాట పట్టారని జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు రెండవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే చెప్పారో అంగన్‌వాడీలకు సంబంధించిన హామీలు తక్షణమే అమలు చేయాలన్నారు. జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని గతంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అధ్యక్షులు, ఆత్మకూరు నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం నాయ కులు ఎం.నాగేంద్ర, ఐద్వా గుల్జార్ బేగం, కొండా లక్ష్మమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, సుప్రజ, విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకట రమణమ్మ, విజయ భారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఎఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద రెండవ రోజు బుధవారం కొనసాగుతున్న సమ్మెను ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కరించేంత వరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అనంతరం వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు టి మాల్యాద్రి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని, ఈ పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం పూర్తి మద్దతును తెలియజేస్తుందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్మికుల నిరవధిక సమ్మెకు స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కె.శ్యామలమ్మ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోగిశెట్టి కిష్టయ్య, యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిణి, బింధు, రాధిక, శాంతికుమారి, అరుణ, పెంచలమ్మ, ధనలక్ష్మి, వజ్రమ్మ, రవణమ్మ, జయలక్ష్మి, వసుంధర దేవి, సౌజన్య, రవణమ్మ, కావలి అర్బన్, 4 మండలాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఆక్రమణలో పంచాయతీ దొరువు

- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆక్రమణ చెర నుంచి పంచాయతీ దొరువును కాపాడాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ మేరకు తహశీల్దార్ సుబ్బయ్య కు, మండల ఎఒ ఉషారాణికి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం లోని నరసాపురం గ్రామానికి సంబంధించి పంచాయతీ దొరువు సర్వేనెంబర్ 163/1, 164/1లో 1.11 సెంట్లు దొరువు ఆక్రమణకు గురైందన్నారు. గతంలో ఎకరా 11సెంట్లు ఉన్న దొరువు నేడు కేవలం 32 సెంట్లు మాత్రమే ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఆక్రమణకు గురైన పంచాయితీ దొరువు స్థలం విలువ సుమారు రూ.4కోట్ల మేరా ఉంటుందని తద్వారా ప్రభుత్వ ఆస్తులకు భారీగా గండి పడుతుందన్నారు. ఆక్రమణకు గురైతే సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంపై అధికారులపై విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. అక్రమార్కుల నుంచి అదికారులు భారీగా ముడుపులు అందుకున్నారన్న ప్రచారం మండలంలో జోరుగా సాగుతుందన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకొని దరువును కాపాడాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి, వెన్ను వేణు, తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణకు గురైన పంచాయతీ దొరువు

జగనన్న సంక్షేమానికి సర్వజన ఆమోదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు రాష్ట్రంలో ప్రజలందరూ ఆమోదిస్తున్నారని, ఆయన సంక్షేమ పాలన కొనసాగాలని కోరుకుం టున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఆయనకు మద్దతు తెలిపి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. చేజర్ల మండలం పుల్లనీళ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలందరిని ఆర్థికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని, తాను అందచేస్తున్న సంక్షేమం ప్రతి కుటుంబానికి చేరువ చేయాలనే ఉద్దేశంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకుని మరింత మందికి లబ్ధి చేకూరేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తమది రాజకీయ కుటుంబమైనప్పటికి తాను రాజకీయాలకు దూరంగా ఉండేవాడినని, తన తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా అందరికి సేవలందించారని తెలిపారు. ఆ సమయంలో అనేక మంది ఆయన వెంట నడిచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేశారన్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికై ఒకటిన్నర సంవత్సరమే అయిందని, పలు గ్రామాల్లో ప్రజలు, నాయకులు తెలిపిన సమస్యలన్నింటినీ పరిష్కరించుకుంటూ వస్తున్నానని తెలిపారు. ప్రజలు, నాయకులు తమ సంపూర్ణ సహకారం తనకు అందచేస్తూ మరింత ప్రోత్సహిస్తున్నారని, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎంపిపిలు తూమాటి విజయ భాస్కర్‌రెడ్డి, కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, కొమ్మి సిద్ధుల నాయుడు, తదితరులున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రధానోపాధ్యాయుల్లు


నల్ల బ్యాడ్జీలతో హెచ్‌ఎంల నిరసన


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పాఠశాల నిర్వహణకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలకు సంబంధించిన స్టేషనరీ కోసం అందజేసేవారని, ప్రస్తుతం వాటిని అందజేయడం లేదన్నారు. దాంతో నిర్వహణ భారంగా మారిందని ప్రధానోపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఆత్మకూరు ఎడ్యుకేషన్ డివిజన్ పరిధిలోని 9మండలాల ఎంఇఒలు, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు బుజ్జయ్య, ప్రధానోపాధ్యాయులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు అపూర్వ ఆదరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు





గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సిఎం జగన్మోహన్ రెడ్డికి అపూర్వ ఆదరణ, దీవెనలు వెల్లువెత్తుతున్నాయని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డి పల్లి సచివాలయ పరిధిలోని టీ కొండారెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తిరుపతి నాయుడు మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి సెంటర్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలుపరిచే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులను కలిసి పాఠశాల పరిస్థితిని విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. టికొండా రెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని ఇంటింటికి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ఎస్‌సి కాలనీ వాసులకు 20యేళ్ల క్రితం సాగులో ఉన్న పొలాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన సర్టిఫికెట్లను వారికి అందజేశారు. ఉదయగిరికోట మేకపాటి కుటుంబానికి అడ్డా అని ఉదయగిరిలో వైసిపి విజయం లాంఛనమే అని జిల్లా కార్యవర్గ సభ్యులు మాగంటి శ్రీనివాసులు సిద్దయ్య, తూర్పు చన్నంపల్లి సర్పంచ్ ఏరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అనంతరం మేకపాటి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఉదయగిరి నియోజకవర్గంలో గతంలో వచ్చిన మెజారిటీల కన్నా ఎక్కువ వచ్చేలా నాయకులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మిత్రమండలి ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు కరోనా నుండి కోలుకొని మళ్లీ మీ ముందుకు తీసుకువచ్చాయని మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కనుమూరి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఇందిరానగర్ కాలనీ వాసులకు ఆయన దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాలు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుని మిత్రమండలి స్వచ్ఛంద సేవాసంస్థతో నియోజకవర్గ ప్రజలకు రక్తదానం కోసం అనేక బ్లడ్ క్యాంపులు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం విద్యార్థులను యువతను అన్ని విధాల ప్రోత్సహిస్తూ ఆదరించారన్నారు. కరోనా సమయంలో దళిత గిరిజన సామాజిక వర్గాలకు నిత్యావసర వస్తువులు అన్నదానం చేపట్టానని ఆ తరుణంలో తనకు కరోనా రావడంతో కొద్దిగా ప్రజలకు దూరమయ్యాయని, అప్పుడు చేసిన సేవా కార్యక్రమాలు మళ్లీ మీ ముందుకు తనను తీసుకువచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. నేడు ఎంఆర్‌పిఎస్ నాయకులు బాల గురవయ్య, రాష్ట్ర నాయకులు జాషువా పిలుపుమేరకే ఈ దుప్పట్లు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. స్థానికులు ఆయనను ఆశీర్వదించారు.

విద్యకు సిఎం అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట :



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ భావితరాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హసనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐటిఐ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణతో అత్యధిక ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, ఒక ఇంజనీర్ కింద 16మంది ఐటిఐ చదివిన వారు అవసరమవుతారని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు. మండలంలోని హసనాపురంలో రూ.6.76కోట్లతో నిర్మించిన నూతన ఐటీఐ కళాశాల భవనాన్ని వర్క్ షెడ్లను ఆయన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఐటిఐ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కళాశాలలు మూడు ఉన్నాయని, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఐటిఐ కళాశాలలకు శాశ్వత భవనాలు ఉన్నాయని, ప్రస్తుతం ఎఎస్‌పేట మండలం హసనాపురంలో శాశ్వత భవనంలో కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. మండల కేంద్రమైన సంగంలో ఎడిఎఫ్ సౌజన్యంతో ప్రయివేట్ భాగస్వామ్యంతో ఐటిఐ కళాశాల నిర్మాణం జరుగుతుందని వివరించారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపిపి బి.పద్మజా రెడ్డి, రాజవోలు మాజీ సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి, అంబవరపు కోటిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాషా, సర్పంచ్ వెంకటకృష్ణయ్య, వైసిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి, తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కాటూరు జనార్దన్ రెడ్డి, నేలపాటి శ్రీనివాసులు మాలాద్రి నాయుడు, గూడ భాస్కర్ రెడ్డి, శ్రీహరి, షేక్ జిలాని భాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల ధర్నా



ప్రజాశక్తి-ఉదయగిరి : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్‌టిసి డిపో ఎదుట బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లును చెల్లించాలని, అక్రమ బదిలీలను ఆపాలని, నూతన బస్సులను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మౌలాళి, వెంకటేశ్వర్లు, రవి, తదితరులున్నారు.

బాధితురాలికి ఎంఎల్ఎ ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి : స్థానిక 18 వార్డులో మంగళవారం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధితురాలు దుడ్డు రాజేశ్వరీకి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి రూ.50వేలు తన సొంత నిధుల నుండి ఆర్థికసాయం అందజేశారు. బుధవారం ఆయన బాధితురాలి కాలిపోయిన ఇంటి వద్దకు పోయి పరామర్శించారు. వారికీ ప్రభుత్వం నుండి విపత్తు సాయం ఇప్పించాల్సిందిగా ఆర్‌డిఒను ఫోన్ ద్వారా కోరారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డిలు చెరోక రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. బాధితురాలికి అండగా ఉంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చెన్ను ప్రసాద్ రెడ్డి, కనుపర్తి రాజ శేఖర్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



విజేతలుగా జె.బి., డికెడబ్ల్యూ కళాశాలలు

ప్రజాశక్తి-కావలి : గత రెండు రోజులుగా కావలి విశ్వోదయ క్రీడామైదానంలో జరిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రీడాపోటీలలో పురుషుల విభాగంలో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థి మహేష్, మహిళల విభాగంలో నెల్లూరు డి కే డబ్ల్యూ డిగ్రీ కళాశాల విద్యార్థిని సుప్రియ ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లు సాధించారని స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా "రాయి మాల్యాద్రి తెలిపారు. ఈ పోటీలలో డా "ప్రసాద్ రెడ్డి నిర్వహణను పలువురు అభినందించారు.

ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు యేళ్లతరబడి భూమిలో కరిగిపోవని వాటితో అనర్థాలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు పేర్కొన్నారు. అభ్యుదయ మహిళా మండలి మున్సిపల్ కార్యాలయం సహకారం తో బుధవారం ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, వినియో గించడం వల్ల ప్రజల ఆరోగ్యం సైతం తెలిపారు. పర్యా వరణ నెట్‌వర్క్ కన్వీనర్ విజయబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనర్థాలపై తమసంస్థ తరపున కల్పిస్తున్నామని, కొంత మార్పు వచ్చినట్లు తెలిపారు. వైఎస్ఆర్ జిల్లా కళాకారులులీలమ్మ, స్వర్ణలత పాటలు ఆకట్టుకున్నాయి. మహిళా మండలి అధ్యక్షురాలు జె.జయలక్ష్మి, మున్సిపల్ ఎఇ ప్రసాద్, సచివాలయ శానిటైజేషన్ ఎన్విరాన్ మెంట్ సెక్రటరీ షేక్ నాయబ్ రసూల్, కొండా వెంకటేశ్వర్లు, ప్రీతి ఫౌండేషన్ నిర్వాహకుడు నాగార్జున, విశ్రాంతి ఉపాధ్యాయుడు సాధిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాశక్తి-కోవూరు : మండలం లోని పోతిరెడ్డి పాలెంలోని జాతీయ రహదారి నుంచి ఊరిలోకి వెళ్లే ప్రధాన రహదారి నూతన నిర్మాణా నికి బుధవారం గ్రామసర్పంచ్ నలుబోలు శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇస్తున్న సహకారం కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరిగాయన్నారు. మాజీ సిడిసి చైర్మన్ ఎన్.సుబ్బారెడ్డి, జొన్నవాడ దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సుప్రజ, మండల సేవాదళ్ కన్వీనర్ మల్లికార్జున్, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులురెడ్డి, జి.సుజనీ, భవాని, దొడ్డంరెడ్డి సుజిత్ రెడ్డి, తదితరులున్నారు.